నేటి కందం- నేటికి అందం

తాంతిని దొలగించు కరణి
కాంతులు వెదజల్లు పగిది కఠినమ్మైనన్
శాంతిధ్యాన దినంబు-ప్ర
శాంతిని బొందంగ ప్రజలు జరుపంగ వలెన్ !!

(డిసెంబరు 31 ప్రపంచ శాంతి ధ్యాన దినం)

-రాధశ్రీ



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

మాతృభాష అస్తిత్వం
మనకెంతో సదా ఇష్టం
అప్ డేట్ ఉపాధికి
అవకుంటే మరి కష్టం
పరిరక్షణ భవిష్యత్తుకు
ప్రభుత్వాలే కీలకం
ప్రపంచంతో పోటీపడి
పరుగెత్తుడే మూలకం

-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ మంగళవారం 31-12-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:111 పేజీలు:6 వెల: రూ.1/-

## మన్మోహన్ వేసిన పునాదులతోనే ఆర్థికరంగంలో భారత్ పరుగులు - రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 30: తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలోనూ ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ వేసిన పునాదుల వల్లే నేడు ప్రపంచంతో భారత్ పోటీ పడుతోందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పదవులకే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి ఆయన అని ప్రశంసించారు. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపేందుకు నేడు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. ముందుగా సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆర్థిక వేత్తకు ఘనంగా నివాళులర్పించారు..అనంతరం మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానాన్ని శాసన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, . దేశానికి మన్మోహన్ సింగ్ విశేష సేవలు అందించారని రేవంత్ కొనియాడారు.

ఎల్పీజీ, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌తో సరళీకృత విధానాలను తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీపడేలా దేశాన్ని తీర్చిదిద్దారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

తెలంగాణ రాష్ట్రానికి పురుడు పోసిన వ్యక్తి..

తెలంగాణ రాష్ట్రానికి పురుడుపోసిన వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును మన్మోహన్ పాస్ చేయించారని, ఇందుకు తెలంగాణ ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని సీఎం వెల్లడించారు. తెలంగాణకు రాష్ట్ర హోదా కల్పించిన మానవతావాది, రాష్ట్రానికి ఆత్మబంధువు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. భారతరత్న ఇచ్చి మన్మోహన్‌ను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ఉద్ఘాటించారు. తెలంగాణలో మన్మోహన్‌ను విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. హైదరాబాద్ లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మాజీ ప్రధాని విగ్రహం తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి నింపుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉద్యమాలకు స్ఫూర్తి చంద్ర శేకర్ గౌడ్

### -ఘనంగా సన్మానించిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్ డిసెంబర్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ););బిసి విద్యార్థులు సమస్యలపై ప్రతి బీసీ విద్యార్థి నాయకుడు ముందుకు రావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. జనవరి 3 వతేదిన జరిగే కలక్టరేట్ ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని అన్నారు. ఈ సమావేశం లో 3 న చేపట్టబోయే కలక్టరేట్ ల ముట్టడి కార్యక్రమం పై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి ఉద్యమాలను ముందుకు తెసుకెలుతున్నరంగారెడ్డి జిల్లా బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర శేకర్ గౌడ్ పోరాటాలను ప్రశంశిస్తూ ఆర్ కృష్ణయ్య శాలువా మేమొంటో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లడుతూ ఇదే స్ఫూర్తి తో విద్యార్థి ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెల్లలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అనంతయ్య. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆందోళనతో స్తంభించిన పంజాబ్.. 163 రైళ్లు రద్దు



న్యూఢిల్లీ, డిసెంబర్ 30: రైతు డిమాండ్ల పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు సంఘాలు సోమవారం పంజాబ్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నదాతల డిమాండ్లను నెరవేర్చాలంటూ పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా , సంయుక్త కిసాన్ మోర్చా బంద్ చేపట్టింది. ఈ బంద్‌తో రాష్ట్రం మొత్తం స్తంభించిపోయింది.

రైతులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారు. వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు మూతపడ్డాయి. రోడ్డు, రైలు మార్గాలను రైతులు దిగ్బంధించారు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్, బటిండాలోని రాంపురా ఫుల్, మొహాలీలోని ఐఐఎస్ఈఆర్ చౌక్ వద్ద ఎయిర్‌పోర్ట్ రోడ్డు, కురాలి రోడ్ టోల్ ప్లాజా, లాల్రూ సమీపంలోని అంబాలా – ఢిల్లీ హైవే, ఖరార్ – మొరిండా హైవే సహా కీలక మార్గాలను రైతులు దిగ్బంధించారు.

పంజాబ్ అంతటా ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మూతపడ్డాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200కిపైగా రోడ్లను రైతులు బ్లాక్ చేశారు. దీంతో రవాణా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రైతుల బంద్ రైళ్ల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీ ? పంజాబ్ మధ్య రాకపోకలు సాగించే దాదాపు 163 రైల్వే సర్వీసులకు రద్దయ్యాయి.

విమానాలు, వైద్య, పెళ్లి, ఉద్యోగ ఇంటర్వ్యూ సహా అత్యవసర సేవలను బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. రైతుల బంద్ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మొహాలి జిల్లా అంతటా దాదాపు 600 మంది పోలీసు సిబ్బంది మోహరించారు. సీనియర్ పోలీస్ అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి.

## కరెంటు వైర్లపై దూకిన కోతి.. బైకుపై వెళ్తున్న ముగ్గురు దుర్మరణం..

హైదరాబాద్, డిసెంబర్ 30:విధి చాలా విచిత్రమైనది..! ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం ఎవరికీ సాధ్యం కాదు..! మృత్యువు ఎప్పుడు ఏ రూపంలో ముంచుకొస్తుందో అస్సలే అంచనా వేయలేం..! తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని ఘోరక్‌పూర్‌లో జరిగిన ఓ విషాద ఘటన.. మరణం మన చేతిలో లేదని రుజువు చేసింది. ఘోరక్‌పూర్‌లోని సోన్‌బర్సా మార్కెట్ ఏరియాలో జరిగిన ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

వివరాల్లోకి వెళ్తే.. స్థానిక నివాసి అయిన ఓ వ్యక్తి తన కుమార్తె, మేనకోడలుతో కలిసి బైకుపై బయటికి వచ్చాడు. వారు సోన్‌బర్సా మార్కెట్ ఏరియాలోని డంపింగ్ యార్డు దగ్గరికి చేరుకోగానే.. వారి పైనున్న 11 కేవీ విద్యుత్ వైర్లపై కోతి దూకింది. దాంతో ఓ వైర్ తెగి బైక్‌పై పడింది. దాంతో ముగ్గురూ విద్యుత్ అఘాతానికి గురయ్యారు. అందరూ చూస్తుండగానే క్షణాల్లో ముగ్గురూ అగ్నికి ఆహుతయ్యారు.

వారిని రక్షించేందుకు స్థానికులు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కోతి దూకడంవల్లే విద్యుత్ వైర్ తెగిపడిందని, మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని విద్యుత్ అధికారులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పించిన కేటీఆర్




హైదరాబాద్, డిసెంబర్ 30:రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా ప్రతి ఏడాది సమర్పించే 'చాదర్'ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహమూద్ అలీ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మత పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం..



నిజామాబాద్, డిసెంబర్ 30: ఎన్నికలు వస్తున్నందునే వలస పక్షులు మళ్లీ వాలుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరడం ఖాయమని నిజామాబాద్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్రవంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఇబ్బందులు పరిష్కరించడానికే ప్రజలు కాంగ్రెస్ కి పట్టం కట్టారని కవిత అంటున్నారని, గత పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ఏమి చేయలేదని కవిత ఒప్పుకున్నారన్నారు.

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని, కుటుంబ పాలన, ప్రజాప్రతి నిధుల ఇండ్లపై దాడులు, లిక్కర్ స్కాం లతో కాలం వెళ్ల దీశారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు హామీల అమల మీద ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. "పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్" గురించి కవిత మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, పోలీసు వ్యవస్థని నిర్వీర్యం చేసిందే కేసీఆర్ సర్కార్ అన్నారు.

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పోలీసింగ్ ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ సర్కారులో కాంగ్రెస్ పోలీసింగ్ లా పోలీసు వ్యవస్థ తయారైందన్నారు. కెసిఆర్ విధానాలను అమలు చేయమని కాంగ్రెస్ సర్కారుని కవిత కోరుతున్నారని, ప్రస్తుతం రేవంత్ సర్కార్ ప్రజల వాగ్దానాలను గాలికి వదిలేసి అదే ఫార్ములాను పాటిస్తున్నాడన్నారు.

భయపడే రక్తం కాదని కవిత అంటున్నారని, ఆమెది జలగల్లా పిలిచే రక్తమని వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ కి కేటీఆర్ కి భయం లేకపోతే క్వాష్ పిటిషన్ ఎందుకు వేశారని ప్రశ్నించారు. నిజామాబాద్ పవర్ ఏందో చూపిస్తామని కవిత అంటున్నారని, 2019 పార్లమెంట్, 2020 కార్పొరేషన్ ఎన్నికల్లోనే నిజామాబాద్ పవర్ ఏందో ప్రజలు చూయించారన్నారు.

బీఆర్ఎస్ నిజామాబాద్ లో ఎప్పుడో ఖతం అయిపోయిందని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు సైతం దొరకరని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగిరేది భారతీయ జనతా పార్టీ జెండానే అన్నారు. గత ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని తృటిలో కోల్పోయామని , ఈసారి పూర్తి మెజారిటీతో మేయ స్థానాన్ని కైవసం చేసుకుంటామని స్రవంతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావే శంలో భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు, నాయ కులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో డ్రగ్స్ పార్టీ..

హైదరాబాద్, డిసెంబర్ 30:న్యూ ఇయర్ వేడుకలకు ముందే హైదరాబాద్ లో డ్రగ్స్ పార్టీ కలకలం రేపింది.

గచ్చిబౌలిలోని క్వాక్ ఎరీనా క్లబ్‌లో డ్రగ్స్ పార్టీ జరిగినట్లు సమాచారం అందుకున్న తెలంగాణ నార్కోటిక్ బ్యూరో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ క్రమంలో పబ్‌కు హాజరైన వారిలో ఎనిమిది మందికి డ్రగ్స్‌కు పాజిటివ్‌గా తేలినట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు వారిని విచారిస్తున్నారు.

## రద్దీ రహదారిపై నిప్పుల వర్షం..



న్యూఢిల్లీ, డిసెంబర్ 30: వాహనాల రద్దీతో ఉన్న జాతీయ రహదారిపై నిప్పుల వర్షం కురిసింది. ఇది చూసి వాహనదారులు షాక్ అయ్యారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో అధికారుల నిర్లక్ష్యంపై నెటిజన్లు మండిపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన హర్యానాలోని గుర్గావ్‌లో ఈ సంఘటన జరిగింది. జాతీయ రహదారి 8పై వాణిజ్య ప్రకటనల బోర్డు ఏర్పాటు చేసేందుకు వెల్డింగ్ పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిప్పు రవ్వలు ఆ రోడ్డుపై వర్షంగా కురిశాయి. కదులుతున్న కార్లు, బస్సులు, బైక్‌లపై నిప్పురవ్వలు పడ్డాయి. ముందు జాగ్రత్త కోసం ఒక బస్సును డ్రైవర్ నిలిపివేశాడు.

కాగా, ఒక డాక్టర్ ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'గుర్గావ్‌లోని ఎన్‌హెచ్ 8పై దృశ్యాలు. ట్రాఫిక్ మళ్లింపు లేదా నియంత్రణ లేదు.

అగ్నిమాపక భద్రతా జాగ్రత్తలు లేవు. వర్క్ జోన్ ఐసోలేషన్ లేదు. విపత్తుకు దారితీసే సరైన వేదిక' అని విమర్శించారు.

మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికారుల నిర్లక్ష్యం, భద్రతా లోపాలపై నెటిజన్లు మండిపడ్డారు. ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.. అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. మరోసారి ఇలా జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఆ లేన్ మూసివేస్తామని పేర్కొన్నారు.



విజయ ఆర్ట్స్ అకాడమీ పెయింటింగ్ కాంపిటీషన్లో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు జర్నలిస్టు తెలకపల్లి రవి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న గాదె ఫ్రెండ్స్ జోసెఫ్.

## మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్ సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 30: మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్ల, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు.

## రాష్ట్రంలో 10 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ

హైదరాబాద్, డిసెంబర్ 30: తెలంగాణలో తాజాగా 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను బదిలీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్(2021), రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి(2021), ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్(2022), కామారెడ్డి ఏఎస్పీగబొక్కా చైతన్య(2022), జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి(2022), భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్ (2022), నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా(2022), దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక(2022) బదిలీ అయ్యారు.

## ముదిరాజ్ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



ఖమ్మం, డిసెంబర్ 30 (నేటినిజం ప్రతినిధి) :మహిళా మత్య సహకార సంఘం కొత్తగూడెం, ధంసలాపురం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ని సోమవారం ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు కాశబోయిన అనంత రాములు చేతులమీదుగా టైనిటాస్ హై స్కూల్, బస్ డిపో రోడ్డు నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు, కో-ఆప్ సొసైటీ ప్రెసిడెంట్ ముద్దనబోయిన భవాని, సెక్రెటరీ పిట్టల కల్పన, మాజీ ఫిషరస్ చైర్మన్ ముద్దనబోయిన మంగయ్య, మత్యకార మహిళ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం నవ్య జీవనశైలి మార్పులకు వేదిక కావాలి !

2024 చరిత్రలో కలిసి పోతూ, 2025 తెర మీదికి వస్తున్నది. కొత్త సంవత్సరం కోటి ఆశల మూటలు తోడ్కొని రావాలని కోరుకుంటున్నాం. వ్యక్తిగత, సామాజిక, వృత్తిపరమైన, కుటుంబపరమైన బాధ్యతలతో జీవితం పయనిస్తున్నది. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఇతర రంగాల్లో ముందుకు పోగలుగుతాం. కొత్త సంవత్సర వేడుకల్లో మునిగి పోతున్న వేళ మనం రానున్న 12 నెలల్లో వ్యక్తిగత శారీరక, మానసిక ఆరోగ్యానికి తీసుకోవలసిన నిర్ణయాలను నేడు దృఢ కంపల్పంతో తీసుకుందాం. మన జీవనశైలిని మరింత సానుకూల దిశగా దశల వారీగా మార్చుకుందాం, ఆరోగ్య సౌభాగ్యాలను పెంచుకుందాం. మనం తీసుకోవలసిన లక్ష్యాలు అతి క్లిష్టమైనవి లేదా అతి సులభమైనవిగా ఉండకూడదు. అసాధ్యమైన లక్ష్యాలను ఎంచుకున్నపుడు వైఫల్యాలు వెక్కిరించి మానసిక విశ్వాసం సన్నగిల్లుతుంది. అతి స్వల్ప లక్ష్యాలను ఎంచుకున్నపుడు మన శక్తి సామర్థ్యాలు పూర్తిగా వినియోగపడవు. నేటి అసౌకర్యం రేపు సానుకూల సౌకర్యంగా మారి మన జీవనశైలిని సుసంపన్నం చేయాలి.

## దిన చర్యకు మెరుగులు దిద్దుదాం:

దిన చర్యను నిశితంగా పరిశీలిద్దాం. అవసరమైన స్వల్ప మార్పులను చేసుకుందాం. మన కండర, మానసిక ఆరోగ్యానికి వేకువ జామున నిద్ర లేచే ప్రయత్నం చేద్దాం. ఉదయ భానుడి కిరణాలు సోకుతున్న వేళల్లో సైక్లింగ్, వాకింగ్ లేదా స్విమ్మింగ్, జాగింగ్, యోగా, ప్రాణాయామం, లేదా ధ్యానం చేయడానికి సమయం కేటాయిద్దాం. నిన్నటి కన్న నేడు కుటుంబంతో గడిపి సమయాన్ని పెంచుదాం. మన ఆదాయ వ్యయాలను అధ్యయనం చేసి అనవసర వ్యయాలను తగ్గిస్తూ పొదుపుకు పట్టం కడదాం. ప్రతి రోజు సరైన నిద్రకు తగు సమయాన్ని కేటాయిద్దాం. నిద్ర లేమి సమస్య పలు అనారోగ్యాలకు హేతువు అవుతుందని తెలుసుకుందాం. మన ఎదుగుదలకు ఉపకరించే నూతన అభిరుచులను పెంచుకోవడానికి కొత్త వ్యక్తులతో లేదా సృజనశీల సమూహాలతో సంబంధాలను పెంచుకుందాం.

## దురలవాట్లకు దూరం జరుగుదాం:

పొగ లేదా మద్యం తాగే అలవాటుగా వారు దానిని 2025లో తగ్గించడానికి కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు పరుద్దాం. పీచు పదార్థాలు అధికంగా ఉన్న శాకాహారాలను మన మెనూలో చేర్చుదాం. ఏడాదిలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షకు చేసుకునే అలవాటును 2025లోనైనా ప్రారంభిద్దాం. మన ఇంటి లేదా కార్యాలయ లేదా విద్యాలయ ప్రాంగణాల్లో ఒకటి లేదా అంత కన్న ఎక్కువ మొక్కలను దత్తత తీసుకొని వాటి ఆలనాపాలనా చూసుకుంటూ మానసిక సంతోషాన్ని పెంచుకుందాం. మన ఇంటికి లేదా కార్యాలయానికి చేరుకోవడానికి లిఫ్ట్‌కు బదులు మెట్ల మార్గాలను ఎంచుకొని ఆరోగ్యాలను పదిల పరుచుకుందాం.

ఏడాదిలో కనీసం రెండు సార్లు సెలవుల్లో కొత్త ప్రదేశాలను దర్శించడానికి ప్రయాణ ప్రణాళికలు అమలు పరుద్దాం.

మనం ప్రేమించే వ్యక్తులతో పాటు మనల్ని ప్రేమించే వ్యక్తులతో గడపడానికి కొంత సమయం కేటాయిద్దాం. రోజు దాదాపు 4 లీటర్ల నీటిని తాగడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి కఠిన నిర్ణయాలను జనవరి 01, 2025 రోజున తీసుకుందాం.

నూతన సంవత్సర వేడుకల్లో అత్యుత్సాహంతో పాల్గొనకుండా కొంత సమయాన్ని కేటాయించి 2025లో అమలు పరచవలసిన నూతన జీవనశైలి మార్పుల గూర్చి స్పష్టమైన నిర్ణయాలు తీసుకుందాం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని రుజువు చేద్దాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# విశాఖ ఆర్ కే బీచ్ లో ప్రదర్శన నిర్వహించిన భారత నావికా దళం



న్యూఢిల్లీ, డిసెంబర్ 30:కళ్లు చెదిరే ప్రదర్శనతో ఆంధ్రప్రదేశ్ ప్రజలను మంత్రముగ్ధులను చేయడానికి భారత నావికా దళం సిద్ధమైంది. వచ్చే జనవరి 4న విశాఖలోని అందమైన ఆర్కే బీచ్ లో ఈ ప్రదర్శన జరగబోతోంది. తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేశ్ పెంధార్కర్ నేతృత్వంలో జరగనున్న ఈ ప్రతిష్ఠాత్మక నావికా దళ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఏర్పాట్లలో భాగంగా తూర్పు నౌకాదళ కమాండ్ (ఈఎన్ సీ), రాష్ట్ర ప్రభుత్వ, నగర పాలనాధికారులు సంయుక్త ప్రాదేశిక సర్వే, సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలతో బలమైన అనుబంధాన్ని పెంపొందించుకోవడంలోనూ, దేశ సముద్ర ప్రయోజనాల పరిరక్షణలోనూ భారత నావికాదళ అచంచలమైన సన్నద్ధతను ప్రతిష్ఠాత్మకమైన ఈ వార్షిక కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. ఉత్తేజకరంగా, చక్కగా తీర్చిదిద్ది రూపొందించిన వరుస కార్యక్రమాల ద్వారా భారత నావికా దళ అత్యాధునిక సామర్థ్యాలను ఇది ప్రదర్శిస్తుంది. యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, ఎయిర్ క్రాఫ్టులు, నావికా దళ బ్యాండ్, సముద్ర కమాండోల (మార్కోస్) ప్రదర్శనలు ఇందులో ఉంటాయి.

వివిధ రకాల యుద్ధనౌకల వేగవంతమైన విన్యాసాలు.. ఫైటర్లు, సముద్ర గస్తీ విమానాలు (ఫిక్స్‌డ్ వింగ్ మారిటైమ్ ఎయిర్ క్రాఫ్ట్), అలాగే వివిధ రకాల హెలికాప్టర్ల వాయు విన్యాసాలు.. సముద్ర, భౌగోళిక దాడుల సామర్థ్య ప్రదర్శన, హెలికాప్టర్ల నుంచి కార్య క్షేత్రంలోకి దళాలను ప్రవేశపెట్టే ప్రదర్శన (షిల్తరింగ్ యాక్టివిటీ), ప్రతిఘటన ఎదురవకుండా కార్యక్షేత్రంలోకి సముద్ర కమాండోల ప్రవేశం ఈ కార్యక్రమంలోని ముఖ్యమైన అంశాలు. విశాఖపట్నం సముద్ర కేడెట్ల ప్రత్యేకమైన హార్న్ పైప్ డాన్స్, ఈఎన్ సీ బ్యాండ్ బీటింగ్ రీట్రీట్ కార్యక్రమం కూడా ఉంటాయి.

రిహార్సల్స్ షెడ్యూలు: డిసెంబర్ 28, 29 తేదీల్లో ప్రాథమిక రిహార్సల్, జనవరి 2న తుది రిహార్సల్ జరగనున్నాయి. ఆర్కే బీచ్ లో ఈ రోజుల్లో జరిగే రిహార్సల్స్ ను వీక్షించడానికి ప్రజలను సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

# మార్చిలో నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి .. ఆ తర్వాత చంద్రబాబు కేబినేట్ లోకి.. పవన్ కల్యాణ్

అమరావతి, డిసెంబర్ 30:రాజకీయాల్లో పని తీరే ప్రామాణికమని, కలిసి పనిచేసిన వారిని గుర్తించాల్సిన బాధ్యత తనకు ఉందని ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తన సోదరుడు నాగబాబు పార్టీ కోసం ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా తనతో పాటు సమానం పని చేశారని చెప్పారు.. వైసీపీ నేతలతో తిట్లు తిన్నా పార్టీ కోసం నాగబాబు నిలబడ్డారన్నారు. ఇక్కడ కులం, బంధుప్రీతి కాదన.. పనిమంతుడా కాదా.. అన్నది చూడాల్సి ఉందన్నారు.. పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా అయనను రాజ్యసభకు పంపాలని భావించామన్నారు. అయితే అది సాధ్యం కాకపోవడంతో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించనున్నామని చెప్పారు. మార్చిలో శాసన మండలికి జరిగే ఎన్నికలలో నాగబాబు కు అవకాశం ఇస్తామని, అ తర్వాత చంద్రబాబు ఆయనను తన కేబినేట్ లోకి తీసుకుంటారని వెల్లడించారు.

ఇక నాదేండ్ల మనోహర్ కులంతో సంబంధం లేకుండా పార్టీని అంటిపెట్టుకుని ఉండటంతో పాటు పార్టీ విజయానికి ఎనలేని కృషి కి ప్రతిఫలంగాను అమాత్య పదవి దక్కిందన్నారు.. ఇక హరి ప్రసాద్ తొలి నుంచి తనకు తోడుగా ఉంటూ పార్టీని బలోపేతం చేశారని అందుకే ఆయనను ఎమ్మెల్సీ ని చేశామన్నారు.. మంత్రి గా బాధ్యతలు నిర్వహిస్తున్న కందుల దుర్గేష్ కులం ఏమిటో ఇప్పటివరకు తనకు తెలీయదన్నారు.. పార్టీకి ఆతడు చేసిన సేవలకు గుర్తింపుగానే మంత్రి పదవి ఇచ్చామన్నారు.. పార్టీ కోసం పని చేసే వారికి కులం,మతం, ప్రాంతంలో ఎటువంటి సంబంధం లేకుండా గుర్తింపు ఇస్తామని పవన్ చెప్పారు.

## వచ్చే నెల నుంచి జిల్లాలో పర్యటన

ఇకపై నెలలో సగం రోజులు ప్రజల మధ్యలోనే ఉంటానని చెప్పారు పవన్ కల్యాణ్.. జనవరి 15 తర్వాత 14 రోజుల పాటు జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు.. అరు నెలల పాటు అన్ని జిల్లాలోనూ పర్యటిస్తానని వెల్లడించారు..ప్రజలు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా పాలనలో ముందుకు వెళతామని జనసేనాని వెల్లడించారు.

# మల్లన్న సేవలో తెలంగాణ గవర్నర్ సతీమణి..



అమరావతి, డిసెంబర్ 30: నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానానికి సోమవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సతీమణి సుధా దేవ్ వర్మలు ఆలయాన్ని సందర్శించారు.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయం మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికారు. దేవాలయ ప్రాంగణం అంతటినీ పరిశీలించారు. మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు.

# గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చారు .. సంధ్య ఘటనపై స్పందించిన పవన్ కల్యాణ్

–సంధ్య థియేటర్ తొక్కిసలాటపై స్పందించిన పవన్ కల్యాణ్
–అల్లు అర్జున్ లో మానవత్వం లోపించినట్లుంది
–జరిగిన సంఘటనపై వెంటనే అర్జున్ స్పందించాల్సిది
–భాదిత కుటుంబాన్ని కనీసం అర్జున్ టీమ్ పరామర్శించాలి
–అవగాహనా రాహిత్యం.. లోపం స్పష్టంగా కనిపిస్తున్నది
–రేవంత్ కక్ష సాధింపుతో అరెస్ట్ చేశారనడం తప్పు
–ఆ స్థాయిని దాటేసిన డైనామిక్ లీడర్
–ఈ సంఘటనలో బన్నీ స్థానంలో రేవంత్ ఉన్నా అరెస్ట్ తప్పదు
–చట్టం ఎవరికీ చట్టం కాదు..
–రేవంత్ పాలన బాగానే ఉందంటూ పవన్ ప్రశంసలు



అమరావతి, డిసెంబర్ 30: సంధ్య తొక్కిసలాట ప్రమాద ఘటనను గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకు తెచ్చారంటూ ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.. సినీనటుడు అల్లు అర్జున్ వివాదంపై తొలిసారిగా ఆయన స్పందించారు.. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన నేడు మీడియాతో చిట్ చాట్ చేస్తూ, సంఘటన జరిగిన వెంటనే అల్లు అర్జున్ స్పందిస్తే బాగుండేదని అన్నారు. ఈ ఘటనలో ఎక్కడో మానవత్వం లోపించినట్లు కనిపిస్తున్నదని అభిప్రాయపడ్డారు..

అర్జున్ స్పందించకపోవడంతోనే..

అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు తెలియదని అన్నారు. చట్టం అందరికీ సమానమేనని . ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టనని చెప్పారు పవన్. వారు ఎంత సేపే భద్రత గురించి వారు ఆలోచిస్తారని అన్నారు.. థియేటర్ స్టాఫ్ అల్లు అర్జున్కు ముందు చెప్పి ఉండాల్సిందని,. సీట్లో ఆయన కూర్చున్నాక చెప్పి తీసుకెళ్లాల్సిందని అంటూ . చెప్పినా ఆ అరుపుల్లో ఆయనకు వినిపించలేదేమో అని అనుమానం వ్యక్తం చేశారు.. అల్లు అర్జున్ తరపున బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేదని, కనీసం ఆయన టీమ్ అయిన బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి వాళ్లను ఓదార్చి పరామర్శిస్తే మానవత్వం పరిమళించేదని పేర్కొన్నారు. కాగా, చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారని,. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్కు వెళ్లేవారు" అని పవన్ పేర్కొన్నారు.

రేవంత్ డైనామిక్ లీడర్

ఇక రేవంత్ పేరు చెప్పకపోవడం వల్లే అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారనే వాదనను పవన్ కల్యాణ్ ఖండించారు.. రేవంత్ రెడ్డి అస్థాయి నాయకుడు కారని, అతడో డైనమిక్ టీడర్ అంటూ ప్రశంసించారు.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గొప్ప నాయకుడని,. కిందిస్థాయి నుంచి ఎదిగారని అన్నారు.. సంధ్య ఘటనలో బన్నీ స్థానంలో రేవంత్ ఉన్నా అరెస్ట్ అయ్యేవారని ఇందులో ఎవరికీ మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుపోతున్నదని, ఇందులో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు..

రేవంత్ పాలన గుడ్ ..

ఇక రేవంత్ తెలంగాణలో వైసిపి విధానాల విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదన్నారు. తెలంగాణ చిత్ర పరిశ్రమకు అవసరమైన మేర సాయం రేవంత్ సర్కార్ చేస్తున్నదని అన్నారు పవన్.. అందుకే ఎన్నడూ లేని విధంగా టిక్కెట్ ధరలు పెంపు, బెన్ ఫిట్ షోలకు అవకాశం రేవంత్ ఇచ్చారన్నారు . తెలంగాణలో రేవంత్ పాలన బాగనే ఉందటూ ఎపి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కితాబు ఇచ్చారు..

# 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి యువ సృజనకారుల ఉత్తేజకరమైన, క్రియాశీల తోడ్పాటు ఊపునిస్తుంది: శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:భారత సృజనాత్మక, వినోద రంగంలో ప్రధాన ఘట్టానికి సంబంధించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మన్ కీ బాత్ 117వ ఎపిసోడ్ లో ఉత్తేజకరమైన సమాచారాన్ని పంచుకున్నారు. జాతినుద్దేశించి ప్రసంగిస్తూ, వచ్చే ఏడాది ఫిబ్రవరి 5–9 మధ్య ప్రపంచ శ్రవ్య దృశ్య వినోద సదస్సు (వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ .. వేవ్స్)ను మొదటిసారిగా భారత్ లో నిర్వహించబోతున్నట్టు ప్రకటించారు.

వేవ్స్ సదస్సు: భారత సృజనాత్మక ప్రతిభకు అంతర్జాతీయ వేదిక

ప్రపంచంలోని ఆర్థిక దిగ్గజాలు సమావేశమయ్యే దావోస్ వంటి కార్యక్రమాలతో వేవ్స్ సదస్సును పోలుస్తూ.. "భారత సృజనాత్మక ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప అవకాశం రాబోతున్నది. మీడియా, వినోద పరిశ్రమకు చెందిన దిగ్గజాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృజనకారులందరూ భారత్ కు వస్తారు. సృజనాత్మక రంగంలో భారత్ ను అంతర్జాతీయ వేదికగా నిలిపే దిశగా ఈ సదస్సు ముఖ్యమైన ముందడుగు" అని ప్రధానమంత్రి ప్రముఖంగా పేర్కొన్నారు.

వేవ్స్ సన్నాహకాల్లో యువ సృజనకారుల పాత్ర కీలకమైనదనీ, భారత సృజనాత్మక రంగపు చేతనాత్మకమైన స్ఫూర్తిని అది ప్రతిబింబిస్తుందని ఉద్ఘాటించారు. దేశ యువత ఉత్సాహమూ, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ త్వరితంగా వృద్ధి చెందడంలో వారి పాత్రా గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా పురోగమించడంలో భారత్ కు అది కీలకమైన చోదకంగా ఉపయోగపడుతుందన్నారు.

"మీరు యువ సృజనకారులైనా, లబ్ధ ప్రతిష్ఠులైన ప్రముఖులైనా.. మీది బాలీవుడ్ అయినా, ప్రాంతీయ సినిమా అయినా.. టీవీ పరిశ్రమ నిష్ణాతులైనా లేదా యానిమేషన్ – గేమింగ్ నిపుణులైనా లేదా వినోద సాంకేతికతలో ఆవిష్కర్తలైనా.. వేవ్స్ సదస్సులో భాగం కావాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను" అని ఆయన అన్నారు. వినోద, సృజనాత్మక పరిశ్రమల్లో భాగస్వాములందరినీ వేవ్స్ సదస్సులో క్రియాశీలకంగా పాల్గొనవలసిందిగా ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు.

సహకారాన్ని పెంపొందించడం తోపాటు ప్రపంచ స్థాయి సృజనాత్మక రంగ కేంద్రంగా భారత సామర్థ్యాన్ని చాటుతూ.. భారత సృజనాత్మక ప్రతిభకు అంతర్జాతీయ వేదికగా నిలిచేందుకు వేవ్స్ సదస్సు సిద్ధమవుతోంది. యానిమేషన్, గేమింగ్, వినోద సాంకేతికత, ప్రాంతీయ ప్రధానస్రవంతి సినిమాలలో భారత పురోగతిని కూడా ఇది ప్రముఖంగా చాటుతుంది. భారత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ప్రధానమంత్రి.. మీడియా, వినోద రంగాల్లో అంతర్జాతీయ అగ్రగామిగా భారత స్థానాన్ని సుస్థిరం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

శత జయంతి సందర్భంగా సినీ దిగ్గజాల సంస్మరణ

పలువురు భారత సినీ దిగ్గజాల శత జయంత్యుత్సవాల సందర్భంగా ప్రధానమంత్రి హృదయపూర్వక నివాళి అర్పించారు. చిరస్మరణీయమైన తన చిత్రాల ద్వారా భారత కళాత్మక శక్తిని రాజ్ కపూర్ చాటి చెప్పారనీ, మంత్ర ముగ్ధులను చేయగల మహమ్మద్ రఫీ గాత్రం అన్ని తరాల్లోనూ ప్రతిధ్వనిస్తుందనీ, భారతీయ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ తెలుగు సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో అక్కినేని నాగేశ్వరరావు విశేషంగా కృషి చేశారనీ ప్రధానమంత్రి గుర్తుచేశారు. ఐక్యతా స్ఫూర్తినీ, అవగాహననూ కలిగించేలా తపన్ సిన్హా సామాజిక స్పృహతో సినిమాలు తీశారన్నారు. భారత చలనచిత్ర రంగంలో స్వర్ణయుగాన్ని రూపుదిద్దడంతోపాటు... భారతయ సాంస్కృతిక వారసత్వాన్ని ఈ దిగ్గజాలు ఏ విధంగా బలోపేతం చేశారో శ్రీ మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. తరతరాలకూ ఆరాధ్యనీయమైన, అందరిలోనూ స్ఫూర్తిని నింపగల శాశ్వతమైన వారసత్వాన్ని వారు మిగిల్చారన్నారు.

55వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం (ఇఫీ) సందర్భంగా కూడా రాజ్ కపూర్, తపన్ సిన్హా, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్), మహమ్మద్ రఫీలకు వారి అద్వితీయమైన ఘనతను స్మరించుకుంటూ ప్రదర్శనలు, ముఖాముఖి వంటి కార్యక్రమాల ద్వారా నివాళి అర్పించడమూ.. తద్వారా ఈ దిగ్గజాల సేవలను సినిమా ప్రపంచానికి చాటడమూ తెలిసిందే.

# మహా కుంభమేళాకు విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు



విజయవాడ, డిసెంబర్ 30: మహా కుంభమేళా సందర్భంగా ఏపీ ప్రజలకు రైల్వేశాఖ తీపి కబురు చెప్పింది. ప్రయాణికుల రద్దీ దృష్టిలో ఉంచుకుని కుంభమేళాకు విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 18, ఫిబ్రవరి 8, 15, 23 తేదీల్లో తిరుపతి–బెనారస్ (07107) ప్రత్యేక రైలు నడవనున్నట్లు పేర్కొన్నారు.

తిరుపతి–బెనారస్ (07107) ప్రత్యేక రైలు జనవరి 18, ఫిబ్రవరి 8, 15, 23 తేదీల్లో శనివారం రాత్రి 8.55 గంటలకు తిరుపతిలో బయలుదేరి.. సోమవారం మధ్యాహ్నం 3.45 గంటలకు బెనారస్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07108 నంబరు రైలు జనవరి 20, ఫిబ్రవరి 10, 17, 24 తేదీల్లో బెనారస్‌లో మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుంది. తిరుపతి–బెనారస్ ప్రత్యేక రైలు గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ, మునిగుడ రైల్వే స్టేషన్‌లలో ఆగుతుందని రైల్వే అధికారులు చెప్పారు.

జనవరి 26, ఫిబ్రవరి 2 తేదీల్లో నర్సాపూర్–బెనారస్ (07109) ప్రత్యేక రైలు కూడా నడవనుంది. నర్సాపూర్‌లో ఉదయం 6 గంటలకు బయలుదేరి మరునటిరోజు మధ్యాహ్నం 3.45 గంటలకు బెనారస్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో జనవరి 27, ఫిబ్రవరి 3 తేదీల్లో 07110 నంబరు రైలు బెనారస్‌లో సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరుతుంది.

## జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహాకుంభమేళ

ఇక మహా కుంభమేళాకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. 2025 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు.. 45 రోజుల పాటు మహా కుంభమేళా జరగనుంది. ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రత కోసం పారామిలిటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది మోహరించనున్నారు. కుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు 11 భారతీయ భాషల్లో ఏఐ చాట్‌బాట్ అందుబాటులో ఉంటుంది.

# అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ జిమ్మీ కార్టర్ మృతికి సంతాపం తెలిపిన ప్రధాని

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ జిమ్మీ కార్టర్ మృతికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు.

సామాజిక మాధ్యమం ఎక్స్ లో చేసిన ఓ పోస్టులో ఆయన ఇలా పేర్కొన్నారు:

"అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ జిమ్మీ కార్టర్ మృతి అత్యంత బాధాకరం. ఆయన గొప్ప దార్శనికత కలిగిన రాజనీతిజ్ఞుడు. ప్రపంచ శాంతి, సామరస్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారు. భారత్ – అమెరికా సంబంధాలను బలోపేతం చేయడం కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది. ఆయన కుటుంబానికి, స్నేహితులకు, అమెరికా ప్రజలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను".

# తెలంగాణ రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగింది.. కవిత

నిజామాబాద్ హైదరాబాద్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );););: తెలంగాణ రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగింది.. శిక్షలు తగ్గాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. క్రైం రేటు పది శాతం పెరిగిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరగడం తప్ప ఏమీ చేయడం లేదని ధ్వజమెత్తారు. జిల్లాలో ఇంత పెద్ద నాయకులు ఉండి ఏం లాభమని.. బీజేపీ ఎమ్మెల్యేలను పని చేయనీయడం లేదని ఫైర్ అయ్యారు. ఇవాళ (సోమవారం) నిజామాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను కళ్లల్లో పెట్టుకుని చూసుకున్నారని చెప్పారు. ప్రజలను మభ్య పెట్టి కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎప్పుడు వస్తారో తెలియదని మండిపడ్డారు. ఆరు నెలల నుంచి పోలీస్ కమిషనర్ ఇక్కడ లేరని చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామన్నారని.. ఇంతవరకు ఎవరికీ రాలేదని కవిత అన్నారు.

# బనకచర్లకు గోదావరి జలాలు.. తెలుగుతల్లికి జలహారతిగా నామకరణం-చంద్రబాబు



అమరావతి, డిసెంబర్ 30:గోదావరి జలాలను రాయలసీమకు తరలించినట్లయితే ఆ ప్రాంతం సస్యశ్యామలం కావడమే కాకుండా , రాయలసీమలో కరవు మటుమాయం అవుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.. ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆ ప్రాజెక్టు పేరును ప్రకటించారు. 'తెలుగుతల్లికి జలహారతి' అని ప్రాజెక్టు పేరు వెల్లడించారు.

ప్రాజెక్టు గురించి చెబుతూ, రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే రతనాల సీమ అవుతుందని అన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తరచుగా కరవు బారినపడుతున్నాయని వివరించారు. పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల నీటి వినియోగం కారణంగా? కృష్ణా నదిలో తగినంత నీటి లభ్యత ఉండడం లేదని వివరించారు. ఒక్క గోదావరి నదిలో మాత్రమే ఆశించిన మేర జలాలు అందుబాటులో ఉంటున్నాయని చంద్రబాబు తెలిపారు.

గోదావరి నీటిని మళ్లించలగితే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చని పేర్కొన్నారు. నదులు అనుసంధానం చేయగలిగితే రాష్ట్ర వ్యవసాయ రంగానికి నీటి కొరత అనే మాట వినిపించదని స్పష్టం చేశారు. గోదావరి నుంచి కనీసం 300 టీఎంసీల నీటిని కృష్ణా నదికి తీసుకురావడం? కృష్ణా పశ్చిమ, తూర్పు డెల్టాలకు నీళ్లు ఇచ్చిన తర్వాత ఇక్కడ్నించి బనకచర్లకు నీటిని తీసుకువెళ్లడం ఈ ప్రాజెక్టులో ప్రధానమైన అంశమని చంద్రబాబు చెప్పారు.. ఇది మూడు దశల్లో ఉ ంటుందని, దీనిద్వారా వెలుగొండ ఆయకట్టు కూడా కవర్ అవుతుందని పేర్కొన్నారు.

తొలి దశలో నాగార్జునసాగర్ కుడి కాలువపై బొల్లాపల్లి ప్రాజెక్టు వస్తుందన్నారు? ఆ తర్వాత వెలుగొండ ప్రాజెక్టు? అక్కడ్నించి బనకచర్ల ప్రాజెక్టుకు నీళ్లు వెళతాయని చెప్పారు. నల్లమల అడవులను కొంతమేర నరికి టన్నెల్ ఏర్పాటు చేసిన బనకచర్లకు నీళ్ల తీసుకువెళతామని చెప్పారు. ఇదంతా జరిగితే నదుల అనుసంధానం పూర్తవుతుందని, ఈ నదుల అనుసంధానం ప్రక్రియలో ఇవే కాకుండా మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఉన్నాయన్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీకాకుళ, విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లా కొన్ని భాగాలు, నెల్లూరు, కడవ, అనంతపురం? ఇలా రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు కూడా వస్తుందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రాజెక్టు ఏపీకి ఒక గేమ్ చేంజర్ . అందుకే దీనిపేరు కూడా తెలుగుతల్లికి జలహారతి అని నామకరణం చేశామన్నారు చంద్రబాబు. అంటే మనం సమర్పించుకోవడమే, కన్నతల్లికి రుణం తీర్చుకోవడం అనే అర్థంలో ఈ పేరు పెట్టామపి. . ప్రధానీ మోదీకి ఈ ప్రాజెక్టు నివేదికను పంపిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

# సింగిల్ యూజ్ కారీ బ్యాగులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం..

## -తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబెర్ సెక్రటరీ రవి గుగులోతు.

హైదరాబాద్, డిసెంబర్ 30 ( ); నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు సమాజంలో పెద్ద ఎత్తున వస్తా వ్యవస్థను తీవ్రమైన ఇబ్బందులకు, నష్టానికి గురి చేస్తున్నాయని, వాటిని నియంత్రించే చర్యలు చేపట్టాలని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య సోమవారం తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్య కార్యదర్శి రవి గుగులోతు ను కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో స్థానికంగా నిర్వహించే వారాంతపు సంతల్లో ఈ ప్లాస్టిక్ వినిమయం భయపెడుతోందని, అంతేగాక అనేకమంది చిరువ్యాపారులు పెద్దస్థాయిలో వీటి వాడకాన్ని కొనసాగిస్తున్నారని వివరించారు. అంతేగాక సరైన నిర్వహణ లేక గ్రామాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కొండల్లా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని, పలు చోట్ల దహనం జరుగుతున్న వైనం మా సంస్థ గుర్తించిందని కార్యదర్శి దృష్టికి తీసుకుపోయారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన పొల్యూషన్ బోర్డు కార్యదర్శి ... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా. ..కౌన్సిల్ ముద్రణ చేస్తున్న " ఎన్విరాన్మెంట్ యాక్టివిస్ట్ " మాసపత్రిక సంచికను అందజేశారు.

# మాజీ ఎంపీ మందా జగన్నాథంను పరామర్శించిన కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 30:అనారోగ్య సమస్యలతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జగన్నాథం కుటుంబ సభ్యులకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

1996లో మందా జగన్నాథం తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

# 'దేశమంతా ఐక్యంగా ఉండనివ్వండి' అనేది మహా కుంభ సందేశం: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:జాతిని ఉద్దేశించి 'మన్ కీ బాత్' 117వ ఎపిసోడ్‌లో ఈరోజు, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మహా కుంభం యొక్క విశిష్టత దాని విశాలతలోనే కాకుండా దాని వైవిధ్యంలో కూడా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కోట్లాది మంది ప్రజలు గుమిగూడారు. లక్షలాది సాధువులు, వేల సంప్రదాయాలు, వందలాది శాఖలు, అనేక అఖారాలు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగమవుతారు. ఎక్కడా వివక్ష లేదని, ఎవరూ పెద్దవారు కాదు, చిన్నవారు కాదని శ్రీ మోదీ హైలైట్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం అనే ఇలాంటి దృశ్యం ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. కాబట్టి, మన కుంభం కూడా ఐక్యతా మహా కుంభమే. రాబోయే మహా కుంభం ఐక్యతా మహా కుంభ మంత్రాన్ని కూడా బలపరుస్తుంది. పౌరులు ఐక్యతా సంకల్పంతో మహా కుంభ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. "సమాజంలో విభజన మరియు ద్వేష భావాన్ని నిర్మూలించాలనే సంకల్పం కూడా చేద్దాం. నేను కొన్ని మాటల్లో చెప్పవలసి వస్తే, మహా కుంభ్ కా సందేశ్, ఏక్ హో పూర దేశ్ అని చెబుతాను. మహా కుంభ సందేశం, దేశం మొత్తం ఐక్యంగా ఉండనివ్వండి. మరియు మరొక విధంగా ఉంచడం, నేను వ్యక్తపరుస్తాను, గంగా కీ అవిరల్ ధార, నా బంటే సమాజ్ హమారా. ఎడతెగని గంగా ప్రవాహంలా మన సమాజం అవిభాజ్యంగా ఉండనివ్వండి" అని ఆయన పేర్కొన్నారు.

ప్రయాగ్‌రాజ్‌లో ఈసారి డిజిటల్ మహా కుంభ్‌కు దేశం మరియు ప్రపంచంలోని భక్తులు కూడా సాక్షులుగా ఉంటారని శ్రీ మోదీ తెలియజేశారు. డిజిటల్ నావిగేషన్ సహాయంతో, మీరు వివిధ ఘాట్‌లు, దేవాలయాలు మరియు సాధువుల అఖారాలను చేరుకోగలరు. అదే నావిగేషన్ సిస్టమ్ మీకు పార్కింగ్ స్థలాలను చేరుకోవడానికి కూడా సహాయపడుతుంది. మొదటిసారిగా, కుంభ్ ఈవెంట్‌లో AI చాట్‌బాట్ ఉపయోగించబడుతుంది. AI చాట్‌బాట్ ద్వారా కుంభానికి సంబంధించిన అన్ని రకాల సమాచారం 11 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంటుంది. ఎవరైనా ఈ చాట్‌బాట్ ద్వారా టెక్స్ట్ టైప్ చేయడం ద్వారా లేదా మాట్లాడటం ద్వారా ఎలాంటి సహాయం అయినా అడగవచ్చు. ఫెయిర్ ఏరియా మొత్తం AI- పవర్డ్ కెమెరాలతో కవర్ చేయబడుతోంది. కుంభ్ సమయంలో ఎవరైనా ఒకరి బంధువుల నుండి విడిపోతే, వారిని కనుగొనడంలో ఈ కెమెరాలు సహాయపడతాయి. భక్తులకు డిజిటల్ లాస్ట్ అండ్ ఫౌండ్ సెంటర్ సౌకర్యం కూడా లభిస్తుంది. ప్రభుత్వం ఆమోదించిన టూర్ ప్యాకేజీలు, వసతి మరియు హోమ్-స్టే గురించి కూడా భక్తులకు వారి మొబైల్ ఫోన్‌లలో సమాచారం అందించబడుతుంది. ప్రజలు మహా కుంభాన్ని సందర్శించి, #EktaKaMahakumbhతో తమ సెల్ఫీని అప్‌లోడ్ చేసినప్పుడు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని శ్రీ మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు.

జాతిని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, భారతీయ సంస్కృతి ప్రకాశం నేడు ప్రపంచంలోని నలుమూలలకు ఎలా విస్తరిస్తుందో కూడా హైలైట్ చేశారు. అతను తాజ్ మహల్ యొక్క అద్భుతమైన పెయింటింగ్ గురించి ప్రస్తావించాడు, దీనిని ఈజిప్టుకు చెందిన 13 ఏళ్ల దివ్యాంగ్ అమ్మాయి తన నోటితో. కొన్ని వారాల క్రితం, ఈజిప్ట్ నుండి సుమారు 23 వేల మంది విద్యార్థులు పెయింటింగ్ పోటీలో పాల్గొన్నారని, అక్కడ భారతీయ సంస్కృతి మరియు రెండు దేశాల మధ్య చారిత్రక సంబంధాలను వివరించే చిత్రాలను సిద్ధం చేయాలని శ్రీ మోదీ తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొన్న యువకులను అభినందిస్తూ, "వారి సృజనాత్మకతను ఎంత పొగిడినా సరిపోదు" అని ప్రధాన మంత్రి అన్నారు.

# దర్యాప్తు పూర్తిచేశాం.. ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం : నిజనిర్ధారణ కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ లో విద్యార్థినిపై అత్యాచారం ఘటన ఆ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఘటనపై దర్యాప్తు జరిపి నిజనిర్ధారణ చేసేందుకు 'జాతీయ మహిళా కమిషన్ నియమించిన నిజనిర్ధారణ కమిటీ ఇవాళ అన్నా యూనివర్సిటీకి వచ్చి విచారణ జరిపింది. ఉదయం యూనివర్సిటీకి చేరుకున్న కమిటీ సాయంత్రం విచారణ పూర్తిచేసి బయటకు వచ్చింది.

అనంతరం కమిటీ సభ్యురాలు మమతా కుమారి మాట్లాడుతూ.. తాము విచారణ పూర్తిచేశామని, నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు.

ఆ తర్వాత నివేదిక జాతీయ మహిళా కమిషన్‌కు చేరుతుందని, తదనంతరం బాధితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. విచారణలో భాగంగా కమిటీ యూ నివర్సిటీ అధికారులను, బాధితు రాలిని, బాధితురాలి కుటుంబాన్ని, ఎన్జీవోలను ప్రశ్నించింది.

కాగా, అన్నా యూనివర్సిటీలో సెకండియర్ చదువుతున్న విద్యార్థినిపై ఈ నెల 23న ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి క్యాంపస్ వెనుకవైపు ఏకాంతంగా ఉన్న సమయంలో నిందితుడు అక్కడికి వెళ్లి వారిని వీడియో తీశాడు. బాధితురాలి స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం బయటచెబితే వీడియో బయటపెడుతానని బ్లాక్‌మెయిల్ చేశాడు.

# నిష్పక్షపాతంగా పోలీస్ సేవలు.. సీపీ రాజశేఖర్ బాబు




అమరావతి, డిసెంబర్ 30: నిత్యం ప్రజా సేవకు అందుబాటులో ఉంటూ నిష్పక్షపాతంగా పోలీస్ సేవలు అందిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వి రాజశేఖర్ బాబు పేర్కొన్నారు. ఈ ఏడాది సాధారణ నేరాలు గణనీయంగా తగ్గాయన్న ఆయన సైబర్ నేరాలు మాత్రం పెరిగాయన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ పూర్తిస్థాయిలో సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. డోన్లను విరివిగా వినియోగిస్తూ, అవసరాలకు అనుగుణంగా నూతన యాప్ లను రూపొందించే ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ పహారాతో విజిబుల్ పోలీసులకు పెద్దపేట వేస్తున్నామన్న ఆయన నేరాల కట్టడి చేయగలుగుతున్నామన్నారు.

సమాజ సేవలో భాగంగా ఎదురవుతున్న విపత్కర పరిస్థితుల్లో పోలీసులు సమాజ సేవ అందిస్తున్నారని గుర్తు చేశారు. విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఎస్వీ రాజశేఖర్ బాబు వార్షిక నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ? 2024 సంవత్సరంలో పోలీసు శాఖ ఎన్నో సవాళ్లను అధిగమించిందని గుర్తు చేశారు. పోలీసు శాఖ పనితీరు ఎంతో అద్భుతంగా ఉందన్న ఆయన ప్రజలకు సేవ చేయడంలో పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా సేవలు అందించిందని తెలిపారు. అనేక సంస్కరణలు తీసుకువచ్చామని, ఇంకా చాలా గమ్యాలను చేరుకోవాల్సి వుందన్నారు. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారాలను చూపిస్తూ విజయం సాధించినట్లు తెలిపారు. అస్త్రం అనే ఆలోచన విధానం కలిగిన యాప్ తో దసరా ఉత్సవాలను, అలాగే ట్రాఫిక్ సమస్యలను విజయవంతంగా పరిష్కరించామన్నారు. భవాని దీక్షలను పోలీస్ శాఖ పనితీరుతో అద్భుతంగా సేవలందించగలిగామన్నారు.

దాతలు ముందుకు వచ్చి జిల్లాకు 27 డ్రోన్స్ ఇవ్వడం జరిగిందని, ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక డ్రోన్ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్స్ ద్వా రా అధునాతన టెక్నాలజీతో అనేక నేరాలకు అడ్డుకట్ట వేయగలిగామన్నారు. 2025లో అనేక విధానాలతో ముందుకు వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అస్త్రం యాప్ ను ఉపయోగించుకుని రాబోయే ఫ్లై ఓవర్ బ్రిడ్జిలపై, అలాగే మరెన్నో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టనున్నట్లు తెలిపారు. సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్లడం జరిగిందని, దాదాపు 3లక్షల మంది విద్యార్థులను సబ్ స్క్రైబర్ లుగా చేశామని ప్రకటించారు. సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పిస్తూ సైబర్ నేరగాళ్ల ఆట కట్టించడం జరిగిందన్నారు. వరదల సమయంలో పోలీస్ శాఖ అద్భుతంగా పనిచేసి 14రోజుల పాటు విశిష్ట సేవలు అందించడం అభినందనీయమన్నారు.

# మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలి..

# తమిళనాడు గవర్నర్‌కు నటుడు విజయ్ వినతి



తమిళనాడు, డిసెంబర్ 30: : తమిళనాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని టీవీకే పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు. ఈ మేరకు తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవికి విజయ్ ఒక వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా తమిళనాడులో ఇటీవల తీవ్ర ప్రభావం చూపిన ఫెంగాల్ తుఫాను అంశాన్ని కూడా నటుడు విజయ్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు. ఫెంగాల్ తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ప్రభావితమైన వారికి ఇప్పటికీ సరైన రిలీఫ్ అందలేదని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రిలీఫ్ ఫండ్‌ను రిలీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని నటుడు గవర్నర్‌ను కోరారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు దశ.. దిశ చూపిన మన్మోహన్ సింగ్: హరీశ్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 30:దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయనపై పీవీ నరసింహా రావు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయలేదని చెప్పారు. లైసెన్స్ రాజ్, పర్మిషన్ రాజ్, కోటా రాజ్ విధానాలకు మన్మోహన్ స్వస్తి పలికారని తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ నివాళులర్పించింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. యూపీఏ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగినట్లు వార్తలొచ్చాయి. కానీ ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్‌పై ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని గుర్తుచేశారు.

మన్మోహన్ సింగ్ జీవితం దేశ సేవలో ధన్యమైందని చెప్పారు. ఆయన సేవలను గుర్తుంచుకునేలా ప్రభుత్వాలు ఏం చేసినా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పీవీ ఖ్యాతిని చాటేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని, స్కిల్ వర్సిటీకి నరసింహారావు పేరు పెట్టాలని ప్రతిపాదించారు. భారత రత్నకు మన్మోహన్ సింగ్ 100 శాతం అర్హులేనని చెప్పారు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ కోరుతున్నదని తెలిపారు. గతంలో పీవీకి భారత రత్న ఇవ్వాలని బీఆర్ఎస్ తీర్మానించిందని, దానికి అనుగుణంగా కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం ఇచ్చిందని గుర్తుచేశారు.

గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను బాగుచేసేందుకు పీవీ–మన్మోహన్ ద్వయం కృషి చేసిందని వెల్లడించారు. 1996లో కాంగ్రెస్ ఓటమికి ఆర్థిక సంస్కరణలూ కారణమని ఓ కమిటీ నివేదిక ఇచ్చిందని, దానిని చూసిన మన్మోహన్ సింగ్ కంటతడి పెట్టారని పేర్కొన్నారు. మన్మోహన్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విదేశాల్లోనూ ఆయనకు ఉన్నత ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. వాటికంటే దేశమే ముఖ్యమని చాటిన గొప్ప వ్యక్తి మన్మోహన్ అని చెప్పారు. ఆయన ఎప్పుడూ పదవుల కోసం చూడలేదని, పదవులే ఆయనను వెతుక్కుంటూ వచ్చాయన్నారు. మన్మోహన్ సంతాప తీర్మానాన్ని మండలిలోనూ పెట్టి ఉంటే బాగుండేదని చెప్పారు.

# భారతదేశం-ఆస్ట్రేలియా ఆర్థిక సహకారం మరియు వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 30:భారతదేశం–ఆస్ట్రేలియా ఆర్థిక సహకారం మరియు వాణిజ్య ఒప్పందం రెండు సంవత్సరాల అద్భుతమైన విజయాన్ని పూర్తి చేసింది, ఇది పరస్పర వృద్ధిని నడిపిస్తుంది మరియు రెండు ఆర్థిక వ్యవస్థల పరిపూరకతను ప్రదర్శిస్తుంది. ఎనిట–ంబీబ ఇఅం గణనీయంగా అభివృద్ధి చెందిన వాణిజ్య సంబంధాలను కలిగి ఉంది, ఓఓఇలు, వ్యాపారాలు మరియు ఉపాధి కోసం రెండు దేశాలలో కొత్త అవకాశాలను సృష్టించడంతోపాటు వారి ఆర్థిక భాగస్వామ్యానికి పునాదిని పటిష్టం చేసింది. మూడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన భారత ప్రభుత్వం, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి గౌరవప్రదమైన ప్రధానమంత్రి యొక్క 2047 దార్శనికతను సాకారం చేయడానికి పరస్పర శ్రేయస్సును నడపడానికి పటిష్టమైన సహకారం మరియు వినూత్న కార్యక్రమాల ద్వారా ఈ వేగాన్ని కొనసాగించడానికి అంకితం చేయబడింది.

సంతకం చేసినప్పటి నుండి, ద్వైపాక్షిక సరుకుల వాణిజ్యం రెట్టింపు కంటే ఎక్కువ పెరిగింది, 2020–21లో USD 12.2 బిలియన్ల నుండి 2022–23లో USD 26 బిలియన్లకు పెరిగింది. అయితే, మొత్తం వాణిజ్యం 2023–24లో 2023–24లో USD 24 బిలియన్లకు పరిమితం చేయబడింది, ఆస్ట్రేలియాకు భారతదేశం యొక్క ఎగుమతులు 14% వృద్ధి చెందాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బలమైన ఊపును ప్రతిబింబిస్తానే ఉంది. ఏప్రిల్–నవంబర్ 2024 నుండి మొత్తం వాణిజ్య ద్వైపాక్షిక వాణిజ్యం USD 16.3 బిలియన్లకు చేరుకుంది.

2023లో ఒప్పందం యొక్క ప్రభావవంతమైన అమలును హైలైట్ చేస్తూ రెండు దేశాల మధ్య ప్రాధాన్యతా దిగుమతి డేటా మార్పిడి ప్రారంభమైంది. డేటా ఎగుమతి వినియోగాన్ని 79% మరియు దిగుమతి వినియోగాన్ని 84%గా వెల్లడిస్తుంది.

టెక్స్‌టైల్స్, రసాయనాలు మరియు వ్యవసాయం వంటి కీలక రంగాలు గణనీయమైన వృద్ధిని కనబరిచాయి, అయితే వజ్రాలు మరియు టర్బోజెట్‌లతో నిండిన బంగారంతో సహా కొత్త మార్గాలలో ఎగుమతులు ఒప్పందం ద్వారా ప్రారంభించబడిన వైవిధ్యతను హైలైట్ చేస్తాయి. మెటాలిఫెరస్ ఖనిజాలు, పత్తి, కలప మరియు కలప ఉత్పత్తులు వంటి అవసరమైన ముడి పదార్థాల దిగుమతులు భారతదేశ పరిశ్రమలకు ఆజ్యం పోశాయి, ఈ భాగస్వామ్యం యొక్క విజయ–విజయ స్వభావానికి దోహదపడింది. ఎలక్ట్రానిక్స్ మరియు ఇంజనీరింగ్ వంటి రంగాలు వృద్ధికి అవకాశం ఉంది.

ఈ విజయం ఆధారంగా, భారతదేశం–ఆస్ట్రేలియా సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం ఇప్పుడు 10 అధికారిక రౌండ్లు మరియు ఇంటర్–సెషనల్ చర్చలతో పురోగతిలో ఉంది. ECTA వేసిన పునాదిపై CECA నిర్మిస్తుంది, ద్వైపాక్షిక వాణిజ్య ఎజెండాను మరింత గొప్ప ఆశయంతో ముందుకు తీసుకువెళుతుంది. భారతదేశం–ఆస్ట్రేలియా CECA పై స్టాక్‌టేక్ సందర్శన కూడా ఇటీవలే న్యూఢిల్లీలో 4వ తేదీ నుండి 6 డిసెంబర్ 2024 వరకు జరిగిన పురోగతిని అంచనా వేయడానికి మరియు ముందుకు వెళ్లే మార్గాన్ని రూపొందించడానికి ముగించ బడింది. భారతదేశం మరియు ఆస్ట్రేలియా తమ ఆర్థిక భాగస్వామ్యాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయి, పరస్పర శ్రేయస్సును పెంపొందించుకుంటాయి మరియు మరింత స్థితిస్థాపకంగా మరియు డైనమిక్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తాయి.

# బైకర్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లిన బీజేపీ స్టిక్కరున్న వాహనం.

లక్నో, డిసెంబర్ 30: బీజేపీ స్టిక్కర్ ఉన్న వాహనం ఒక బైక్‌ను ఢీకొట్టింది. వాహనం ముందు భాగంలో చిక్కుకున్న ఆ బైక్‌ను రెండు కిలోమీటర్ల వరకు అది ఈడ్చుకెళ్లింది. దీంతో రోడ్డుపై రాపిడికి నిప్పురవ్వలు ఎగసిపడ్డాయి. తీవ్రంగా గాయపడిన బైకర్ మరణించాడు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మొరాదాబాద్‌లోని షాజాద్‌ఖేరా గ్రామానికి చెందిన సుఖ్‌బీర్ ఆదివారం సాయంత్రం బస్లా గ్రామంలోని అత్తమామల ఇంటి నుంచి బైక్‌పై తిరిగి వెళ్తున్నాడు. సంభాల్ జిల్లా సదర్ కొత్వాలి పరిధిలోని అస్మోలి బైపాస్‌లో వేగంగా వెళ్తున్న బొలెరో అతడి బైక్‌ను ఢీకొట్టింది. వాహనం కింద చిక్కుకున్న ఆ బైక్‌ను వాజిద్‌పురం సమీపంలో సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు రోడ్డుపై ఈడ్చుకెళ్లింది. దీంతో రోడ్డుపై బైక్ రాపిడికి నిప్పురవ్వలు ఎగసిపడ్డాయి.

కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుఖ్‌బీర్‌ను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ సోమవారం ఉదయం అతడు మరణించాడు.

మరోవైపు పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ఆ వాహనం స్థానిక గ్రామ సర్పంచ్‌కు చెందినదిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, మరో వాహనంలోని వ్యక్తి రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# నగర వాసులకు గుడ్‌న్యూస్.. మెట్రో వేళల పొడిగింపు !

హైదరాబాద్, డిసెంబర్ 30:ప్రపంచం మొత్తం 2025 కొత్త సంవత్సరాన్ని స్వాగతించడానికి సిద్ధమవుతోంది. డిసెంబర్ 31న ఈ ఏడాదికి వీడ్కోలు పలుకుతూ అందరూ పార్టీలలో మునిగితేలారు. ఈ నేపథ్యంలో నగర వాసులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త అందించింది. కొత్త సంవత్సరం సందర్భంగా మెట్రో రైళ్ల వేళలను పొడిగించాలని మెట్రో నిర్ణయించింది. దీంతో రేపు అర్ధరాత్రి 12:30 గంటల వరకు మెట్రో సేవలు కొనసాగనున్నట్టు అధికారులు తెలిపారు.

